


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

సోమవారం 19 జనవరి 2026 పేజీలు 04


### వరస దొంగతనాల కేసును చేదించిన

# బేల పోలీసులు

**- అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**అదిలాబాద్ జనవరి 18 సూర్య మేజర్ న్యూస్ :**

వరుస దొంగతనాల కేసులో నిందితుడు అభి ఏ కుంచెలవార్ అభినవ్ ను బేల ఎస్సై ప్రవీణ్ కుమార్ పట్టుకున్నట్లు తెలిపారు. శనివారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ నిందితుడు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో బేల మండల కేంద్రం లోని ఫర్టిలైజర్ షాపులు, బ్యాంక్, ఇతర దుకాణాల షట్టర్లు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడ్డానని తెలిపారు. దొంగతనం చేసిన నగదును చేనులో దాచి పెట్టినట్లు, దొంగతనానికి ఉపయోగించిన గడ్డపార, బట్టలు, మొబైల్ ఫోన్ మరియు మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. దొంగలించబడిన నగదు లెక్కించగా మొత్తం రూ.58,000/- ఉన్నట్లు తేలింది.బేల పోలీసులు నగదు, గడ్డపార, బట్టలు, మొబైల్ ఫోన్,మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.



### బిజెపి కృషి ఫలితంగానే

# ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు మంజూరు

**- బిజెపిజిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్**

**మంచిర్యాల టౌన్, జనవరి 18,సూర్య మేజర్ న్యూస్:**

బిజెపి కృషి ఫలితంగానే మంచిర్యాల పట్టణంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతించిందని మంచిర్యాల బిజెపిజిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ అన్నారు. ఆదివారం బీజేపీ మంచిర్యాల కార్పొరేషన్ ఆధ్వర్యంలో బీజాపీ జిల్లా అధ్యక్షులు నగునూరీ వెంకటేశ్వర్ గౌడ్ నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు .ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ మంచిర్యాల టూ టౌన్‌లో ఉంటున్న దాదాపు 70 వేల మంది ప్రజలు గత 60 సంవత్సరాలుగా రైల్వే లైన్ కారణంగా నరకయాతన అనుభవిస్తున్నారు టూ టౌన్ ప్రజల్ని ఓటర్లుగానే గుర్తించారు గత కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల నాయకులు. కానీ బీజేపీ రాష్ట్రఉపాధ్యక్షులు వేరబెల్లి రఘునాథ్ చలవతో వారెన్నో సార్లు రైల్వే జీఎంని ఢిల్లీలో రైల్వే మినిస్టర్ ని కలిసి ప్రజల సమస్యల్ని విన్నపించడం జరిగింది అన్నారు. అందుకుగాను కేంద్ర ప్రభుత్వం మంచిర్యాలకి ఫుట్ ఓవర్ బ్రిడ్జి మంజూరు చేసారన్నారు. దీనికిగాను 30 కోట్ల రూపాయలు విడుదల చేసారన్నారు. రఘునాథ్ చలవతో అండర్ బ్రిడ్జి, వందే భారత ఎక్ప్రెస్ లు కూడా అందుబాటులోకి వచ్చాయి అన్నారు. వందే భారత ఎక్ప్రెస్ మంచిర్యాలలో ఆపు ఇవ్వడం భారతీయ జనతా పార్టీ కృషి ఫలితంగా జరిగిందని అన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బండి సంజయ్, అధికారికంగా 30 కోట్లతో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అనుమతి ఇచ్చారని ఇందులో భాగంగా అధునాతన టెక్నాలజీతో మంచిర్యాల టూ టౌన్ ప్రజలకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి ర్యాంపు,ఎక్సిలేటర్ దుబాట్లోకి రానున్నాయని భవిష్యత్తులో లిఫ్ట్ కూడా ఏర్పాటు చేయడానికి అనుగుణంగా ఈ నిర్మాణం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా రాష్ట్ర నాయకులు, పట్టణ నాయకులు, ప్రజలు పాలుగోన్నారు.ఈ కార్యక్రమంలో రంగ శ్రీశైలం,బోయిని హరికృష్ణ అమిశెట్టి రాజ్ కుమార్, పురుషోత్తం జాజు, పానగంటి మధు, పట్టి వెంకటకృష్ణ, తరుణ్ సింగ్,తదితరులు పాల్గొన్నారు.






### జిల్లాలో ప్రతిభవంతులనైనా క్రీడాకారులకు

# కోదువలేదు

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ప్రతిభావంతులైన క్రీడాకారులకు కొదవలేదని, వారికి సరైన ప్రోత్సాహం అందిస్తే జాతీయ స్థాయిలో రాణిస్తారని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఆదివారం స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఏర్పాటు చేసిన 11వ తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల ప్రారంభోత్సవంలో అదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గోడం నగేష్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు.ముందుగా ముఖ్య అతిథులు స్టేడియంలో క్రీడా జెండాను ఆవిష్కరించారు. అనంతరం క్రీడా స్ఫూర్తికి చిహ్నమైన క్రీడాజ్యోతిని వెలిగించి, పోటీలను అధికారికంగా ప్రారంభించారు. 33 జిల్లాల నుండి తరలివచ్చిన క్రీడాకారుల గౌరవ వందనాన్ని అతిథులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు ఓటమికి కుంగిపోకుండా పూర్తి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. క్రీడాకారుల సౌకర్యార్థం స్టేడియంలో గతంలో ఉన్న వసతుల లేమిని గుర్తించి, తన వంతుగా అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు. మెరుగైన వసతులు ఉన్నప్పుడే క్రీడాకారులు ఏకాగ్రతతో ప్రాక్టీస్ చేసి పథకాలు సాధించగలరని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయిలోనే కాకుండా, జాతీయ స్థాయిలో కూడా రాణించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు.అనంతరం ఎంపీ మాట్లాడుతూ, క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా మానసిక ఉల్లాసానికి ఎంతో తోడ్పడతాయని తెలిపారు. 33 జిల్లాల నుండి తరలివచ్చిన విద్యార్థులకు ఆదిలాబాద్ వేదిక కావడం సంతోషకరమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని, క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో పోటీ పడాలని సూచించారు.ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులలో అద్భుతమైన ప్రతిభ దాగి ఉందని, ఇలాంటి రాష్ట్ర స్థాయి పోటీలు వారి నైపుణ్యాన్ని నిరూపించుకోవడానికి గొప్ప వేదికలని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు, క్రీడాకారుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ప్రతిభ గల విద్యార్థులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. క్రీడలు కేవలం గెలుపోటములకు మాత్రమే పరిమితం కాదని, అవి విద్యార్థులలో క్రమశిక్షణ, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. వివిధ జిల్లాల నుండి వచ్చిన విద్యార్థులు ఇక్కడ స్నేహపూర్వక వాతావరణంలో పోటీ పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీనివాస్, వివిధ జిల్లాల అధికారులు, ప్రజా ప్రతినిధులు, క్రీడా సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.







## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే

**ముధోల్,సూర్య మేజర్ న్యూస్ :**

కుబీర్ మండలంలోని బెల్గాం గ్రామంలో సింధే దాజీ రావు జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన ఆటగాళ్లకు ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత క్రీడల వైపు మరింత ఆసక్తి చూపడం ఆరోగ్యకరమని , యువత సమాజానికి ఎంతో అవసరమని తెలిపారు. క్రీడలు క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విజేతలైన ఆటగాళ్లను ఎమ్మెల్యే అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.



# కర్జెలి రేంజ్‌లో

### అటవీ అభివృద్ధి పనుల పరిశీలన

**- యువతకు వాలీబాల్ కిట్ల పంపిణీ**

**చింతలమానేపల్లి, జనవరి 18, సూర్య మేజర్ న్యూస్**

కర్జెల్లి రేంజ్ పరిధిలో నూతనంగా చేపట్టిన అటవీ అభివృద్ధి పనులను కాగజ్‌నగర్ అటవీ శాఖ డివిజనల్ అధికారి ఎఫ్ డి ఓ అప్పయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా దిందా--బండేపల్లి అటవీ ప్రాంతంలో అటవీ శాఖ ఆధీనంలోకి తీసుకున్న అటవీ భూముల్లో కొనసాగుతున్న పనులను, అలాగే అటవీ ప్రాంతంలోని ఇతర అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. అదేవిధంగా సోలార్ పీటీ / సీపీటీ పనుల పురోగతిని కూడా అధికారులు సమీక్షించారు. అనంతరం కేతినీ గ్రామాన్ని సందర్శించిన అప్పయ్య ఎఫ్‌డీఓ యువతకు వాలీబాల్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి అటవీ, పరిసర ప్రాంతాల సంరక్షణపై అవగాహన కల్పించారు. అటవీ సంపద పరిరక్షణలో యువత కీలక పాత్ర పోషించాలని, అటవీ అభివృద్ధి కార్యక్రమాల్లో వారి సహకారం ఎంతో అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో సుభాష్ ఎఫ్ఆర్ఓ, సెక్షన్ ఆఫీసర్, బీట్ ఆఫీసర్లు, అటవీ శాఖ సిబ్బంది. పాల్గొన్నారు.



# ఘనంగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ 17వ రాష్ట్ర మహాసభలు




- ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి
- అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి
- ఐక్య పోరాటాలతోనే సింగరేణి పరిరక్షణ
- యూనియన్ లో కార్మికుల భారీ చేరికలు
- రాష్ట్ర మహాసభల్లో సిఐటియు నాయకులు







**మందమర్రి, జనవరి 18, సూర్య మేజర్ న్యూస్.**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేసి కార్మిక వర్గం కేంద్రానికి సమ్మెతో బుద్ధి చెప్పాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తుమ్మల రాజారెడ్డి, మంద నరసింహరావు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ లు పిలుపునిచ్చారు. ఎర్ర తోరణాలతో పట్టణమంతా ఎరుపెక్కింది. పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో ఆదివారం సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర 17 వ



మహాసభలను వైభవంగా ప్రారంభించారు. ఈ మాసభలో సిఐటియు కేంద్ర, రాష్ట్ర నాయకులు హాజరై తీర్మానాలను ప్రవేశపెట్టారు. కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత సింగరేణిని వేగవంతంగా ప్రైవేటీకరణను చేస్తుందని ఇది మానుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణి కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేసి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు కార్మికుల సొంత ఇంటి కల నెరవేర్చాలని, కార్మికుల పని స్థలాల్లో సేఫ్టీ వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు మొత్తం 30 తీర్మానాలను ఈ మహాసభల్లో ప్రవేశపెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ మాసభలలో ప్రవేశ పెట్టిన తీర్మానాలు ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసేంతవరకు సింగరేణి కార్మిక లోకం సిఐటియు కేంద్ర, రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపులల్లో భాగ్య స్వాములై దశలవారీగా పోరాటాలతోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. దేశవ్యాప్త సమ్మెకు అన్ని కార్మిక సంఘాలు ముందుకు వచ్చి విజయవంతం చేయాలని, సమ్మెతోనే కార్మిక హక్కులు, ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. బిఎమ్ఎస్ మినహా మిగిలిన జాతీయ కార్మిక సంఘాలు దేశ వ్యాప్తంగా సమ్మెకు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా విభజించి నవంబర్ నెల నుండి అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధం అయ్యిందని, లేబర్ కోడ్ లు అమలైతే కార్మిక చట్టాలు నిర్వీర్యమై కార్మికుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న హక్కులతో పాటు సమ్మె హక్కు, వేతనాల పెరుగుదల, పనిగంటల పెంపు, ఉద్యోగ భద్రత కనుమరుగవుతుందని ప్రభుత్వ రంగ సంస్థల స్థానంలో ప్రైవేటు పరిశ్రమలు ఏర్పాటై కార్మికులను నిరాయుదులుగా చేయడమే కాకుండా, కట్టు బానిసలుగా మారే ప్రమాదముందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. 2025 లో విద్యుత్ సవరణ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ఆమోదించిందని దీని మూలంగా విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ ప్రభుత్వ ఆధీనం నుండి ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు వెసులుబాటు కలిగిందని ఫలితంగా చిన్న పరిశ్రమలు విద్యుత్తును వినియోగించలేని దుస్థితి నెలకొంటుందన్నారు. విద్యుత్ సవరణ చట్టం అమలు అయితే రాష్ట్రంలో ఉచిత విద్యుత్తు, ఎస్సీ, ఎస్టీలు, రజకులు, క్షౌరశాలలకు రాయితీలు నిలిచిపోవడమే కాకుండా రైతాంగానికి తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. వామపక్షాల ఉద్యమాలతోనే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలైందని దానిని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం విబిజి రాంజీ పేరిట కొత్త చట్టం అమలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం నుండి తప్పుకునేందుకు కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. రాష్ట్రంలో అతిపెద్ద ప్రభుత్వ సంస్థగా నిలిచిన సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం కార్మిక సంఘాలు ఐక్యంగా ఉద్యమించాల్సిన తరుణం ఆసన్నమైందని వారు స్పష్టం చేశారు. సింగరేణిలో నూతన బొగ్గు గనులు ప్రాజెక్టులు రాక సింగరేణి మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. సింగరేణి సంస్థకు ప్రభుత్వం నుండి రావలసిన 48 వేల కోట్ల బకాయిలను వెంటనే ఇప్పించాలని వారు డిమాండ్ చేశారు. సింగరేణిని భ్రష్టు పట్టించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, సింగరేణి యాజమాన్యం కుట్రలు పన్నుతుందని ఈ కుట్రాలని తిప్పి కొట్టేందుకు ఈ మహాసభలో వేదికగా మహత్తర కార్మిక ఉద్యమానికి రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం ఐక్య కార్మిక ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఉందని సంస్థ పరిరక్షణ కోసం అన్ని కార్మిక సంఘాలు ముందుకు వచ్చి ఐక్యంగా పోరాడాలని వారు కోరారు. సిఐటియు ఐక్యత పోరాటం నినాదం ఆధారంగా సింగరేణి వ్యాప్తంగా కార్మికులు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. గత గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేకుంటే రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కార్మిక వర్గం కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉందని వారు స్పష్టం చేశారు. ఈ మహాసభల్లో సింగరేణి పరిరక్షణ కోసం కార్మిక సంఘాలు కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ వ్యతిరేక విధానాలను వెంటనే విరమించుకోవాలని, సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, కార్మికుల సొంత ఇంటి కళ నెరవేర్చాలని, మారు పేర్లు వెంటనే సవరించాలని, పెర్క్ పై ఆదాయాన్ని సింగరేణి యాజమాన్యం భరించాలని, కార్మిక కార్మిక చట్టాల మార్పు ను రద్దు చేయాలని, పని స్థలాల్లో రక్షణ చర్యలను వేగవంతం చేయాలని తదితర 30 తీర్మానాలను మహాసభల్లో ఏకగ్రీవంగా ఆమోదించారు. అంతకు ముందు మహాసభలను పురస్కరించుకుని సిపిఎం సీనియర్ నాయకులు మాజీ జిల్లా కార్యదర్శి ఎస్ సత్యనారాయణ జెండా ఆవిష్కరించి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ మహాసభలకు సింగరేణి వ్యాప్తంగా సుమారు 500 మంది ప్రతినిధులు హాజరయ్యారు .ఈ కార్యక్రమంలో విద్యుత్ సవరణ చట్టం, ఉపాధి హామీ పథకం నిర్వీర్యం, వంటి ప్రభుత్వ విధానాలను తీపికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ పాలడుగు భాస్కర్, ఉపాధ్యక్షులు కామ్రేడ్ భూపాల్, ఎస్సీఈయు సిఐటియు గౌరవ అధ్యక్షులు పి రాజారావు, ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బి మధు, మంచిర్యాల జిల్లా కార్యదర్శి రంజిత్, పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ముత్యంరావు, కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బ్రహ్మచారి, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు, ఉప ప్రధాన కార్యదర్శి నాగరాజ్ గోపాల్, ప్రచార కార్యదర్శి మెండు శ్రీనివాస్, మందమర్రి బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకట స్వామి, ఏఐసిడబ్ల్యుఎఫ్ కార్యదర్శి బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్, అన్ని ఏరియాల బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులతో పాటు వివిధ ఏరియాల యూనియన్ డెలిగేట్స్ దాదాపు 250 నుండి 300 వరకు హాజరు అయ్యారు.

---

### ఏదులపాడ్ సర్పంచ్ ఆధ్వర్యంలో

## సొంత నిధులతో రోడ్డు మరమ్మత్తులు

**తిర్యాణి,సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు హనుమండ్ల జగదీష్ పిలుపుమేరకు నాగుల మల్లన్న దేవాలయం నుండి ఏదులపాడు గ్రామ



పంచాయతీ దొండ్ల వరకు 2 కీలోమీటర్ల రోడ్డుని స్వంత నిధులతో మొరంతో మరమ్మత్తులు చేపించిన సర్పంచ్ మడవి పార్వతి అంబరావు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో వెన్నంటే ఉంటానని ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా మా దృష్టికి తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మమత మాజీ ఎంపీటీసీ కొట్నాక యశ్వంత్ రావు పలువురు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

---

## .సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన సీఐ

**ముథోల్ ,జనవరి 18, సూర్య మేజర్ న్యూస్ :**

ముథోల్ నియోజకవర్గ కేంద్రంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సూర్య దినపత్రిక క్యాలెండర్ ను ముథోల్ సిఐ రవీందర్ నాయక్,సబ్ ఇన్స్పెక్టర్ బిట్ల పెర్సిస్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కుబీర్ మండల డి ఆర్ డి ఏ ఇంచార్జ్ ఏపిఎమ్ వందేమాతరం పాల్గొన్నారు.




---

## కోతులను పట్టుకునేందుకు ప్రత్యేక బోన్లు ఏర్పాటు

సారంగాపూర్,జనవరి 18,సూర్య మేజర్ న్యూస్

మండలంలోని జామ్ గ్రామంలో కోతులను పట్టుకునేందుకు ప్రత్యేకంగా బోన్లను ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచ్ కరిపే రవళి విలాస్ తెలిపారు.గత కొన్ని నెలలుగా కోతుల బెడదతో గ్రామస్తులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని,కోతుల వలన పంట నష్టం అధికమవడంతో వాటిని పట్టుకునేందుకు ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు బోన్లను ఏర్పాటు చేసినట్టు



తెలిపారు.పట్టుకున్న కోతులను సుదూర అటవీ ప్రాంతాలకు తీసుకువెళ్లి వదిలి వేయనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చేన్న రాజేశ్వర్,మండల ఉపాధ్యక్షుడు తిరుమల చారి,బిజెపి నాయకులు ఆడెపు మహేందర్,తుల మహేందర్,దాసరి కృష్ణ,నవీన్,అల్లాడి నర్సయ్య, గాదె గోవర్ధన్,లక్ష్మన్,తదితరులు ఉన్నారు.

# పుట్టిన ఊరిపై ఉద్యోగుల మమకారం

**సారంగాపూర్,జనవరి 18,సూర్య మేజర్ న్యూస్**

పుట్టిన ఊరిపై మమకారంతో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు,మండలంలోని కంకేట గ్రామానికి చెందిన ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉద్యోగులు. విద్య ఆవశ్యకత పై గ్రామస్తులకు అవగాహన కల్పించేందుకు విద్య వెలుగు – గ్రామ భవిష్యత్తుకు బాట కార్యక్రమన్ని ఆదివారం రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ చదువు విలువ తెలుసుకోవాలని,చదువుద్వారా జ్ఞానంతో పాటు సమాజాభివృద్ధికి పాటుపడవచ్చు అని,పేదరికం అజ్ఞానాన్ని తొలగించుకోవచ్చని,విద్యను నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. అనంతరం ఇటీవల కాలంలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువతీ,యువకులు గురిజాల




నరేష్,హరికృష్ణ,ప్రసాద్,ప్రవీణ్ కుమార్,డి. రాజు, సాయి చరణ్,శివ గణేష్, రోహిత్,అభినవ్, సంధ్యారాణి,సురేఖ,గీతికలను వారి తల్లిదండ్రులను,నూతనంగా ఎన్నికైన సర్పంచ్ సిందేకర్ సాహెబ్ రావు,ఉప సర్పంచ్ లస్మన్న,మరియు ఇతర పాలకవర్గం సభ్యులను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన వివిధ ఆట పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సాహెబ్ రావు మాట్లాడుతూ ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడినప్పటికీ గ్రామం పై ఉన్న మమకారంతో వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని,ఇటీవల కాలంలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినవారిని స్పూర్తిగా తీసుకొని యువకులు చదువుపై దృష్టి సారించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు నక్క రాజేశ్వర్,కప్పకంటి దయాకర్,అమరాజ్ వెంకటరమణ,శివ గణేష్,శ్రావణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**ముధోల్ , జనవరి 18, సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా ముధోల్ నియోజస్కవర్గం భైంసా పట్టణంలో ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కల్యాణ లక్ష్మీ మరియు షాది ముబారక్ పథకం కింద 177 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ



చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వారి జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా వివాహ సమయంలో ఎదురయ్యే ఆర్థిక భారాన్ని తగ్గించడమే ఈ పథకాల ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సహాయం అందేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీని కలిసిన పెంచికల్ పేట్, అగరగూడ సర్పంచ్ మరియు నాయకులు

**పెంచికల్‌పేట్,సూర్య మేజర్ న్యూస్ :** పెంచికల్‌పేట్ మరియు అగర్‌గూడ సర్పంచ్‌లు మరియు నాయకులు ఎమ్మెల్సీ దండె విట్టల్‌ను అయన నివాసంలో కలిశారు. నేడు జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్ల కృష్ణారావు పర్యటనను పునఃస్థాపించుకుని, గ్రామాల్లో యేండ్లుగా ఉన్న సీసీ రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ,



నీటి సరఫరా, రవాణా సమస్యలు తద్వారా కొత్త మండలంలోని అనేక ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పరిష్కారాల కోసం సహకరించాలని ఎమ్మెల్సీ దండె విట్టల్‌ను కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన, మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని, ప్రజా ప్రభుత్వంలో ప్రతి గ్రామానికి మంచి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పెంచికల్‌పేట్ సర్పంచ్ షేక్ ఉస్మాన్, ఉపసర్పంచ్ మల్యాల శేఖర్, గ్రామ యువకులు, అగర్‌గూడ నాయకులు అల్లూరి రాజు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతగా గేమ్ చెంజర్ టీమ్

**కడెం,సూర్య మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన కేపీఎల్ సీజన్--2 ఫైనల్ మ్యాచ్ ను కడెం సర్పంచ్ ధీకొండ విజయ్ కుమార్,ఎస్సై సాయికిరణ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పొద్దుటూరి సతీష్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కట్టా శ్యాం, జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి మూడేకే మల్లేష్



యాదవ్ లు టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మ్యాచ్ ప్రారంభానంతరం నాయకులు క్రీడాకారులను ఉత్సాహపరుస్తూ, క్రీడల ద్వారా యువత శారీరకంగా, మానసికంగా మరింత దృఢంగా ఎదుగుతారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలకు ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ ఫైనల్ మ్యాచ్ లో గేమ్ చెంజర్,గరుడ వారియర్స్ టీమ్ లు తలపడగా విన్నర్ గా గేమ్ చేంజర్ గెలుపొందింది రన్నర్ గా గరుడ వారియర్స్ టీమ్ నిలిచింది, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా రయిద్ ఎంపిక అయ్యారు, వారికి ఎస్సై సాయి కిరణ్,కడెం సర్పంచ్ దీకొండ విజయ్ కుమార్ లు బహుమతులు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో నిర్వాకులు సంపత్ రెడ్డి ,పిట్టల రాజన్న, శ్రీరామ్, చోటు, షఫి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లెడ్ మురళీగూడ యువతకు బీజేపీ నాయకులు వాలీబాల్ కిట్ పంపిణీ

**పెంచికల్‌పేట్,సూర్య మేజర్ న్యూస్ :** మురళీగూడ గ్రామ యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు బీజేపీ యువ నాయకులు వాలీబాల్ కిట్‌లు పంపిణీ చేశారు. యువత శారీరిక, మానసిక బలాన్ని పొంది క్రీడల్లో రాణించాలనీ, గ్రామ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో జాడి శ్రీను, తొర్రెం రాజు, బద్ది శంకర్, మడావి



చంద్రశేఖర్లు గ్రామ పెద్దలు కొండ లింగయ్య, దుర్గం సుధాకర్, గౌరారం నారాయణ, రాజు పాల్గొన్నారు.

### ఇండియన్ నేవిలో ఉద్యోగం సాధించిన

## యువకునికి సన్మానం

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఇండియన్ నేవిలో ఉద్యోగం సాధించిన ఖానాపూర్ మున్సిపల్ 11వ వార్డు రాజీవ్ నగర్ కు చెందిన రాపెల్లి రవి-అనూష ల కుమారుడు రాపెల్లి దీపాక్



రాజ్ ను, వారి తల్లిదండ్రులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ఖానాపూర్ బీజేపీ నాయకులు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దీపక్ విజయం మన 11వ వార్డు కు, ఖానాపూర్ కు ఘర్వ కారణం అని అన్నారు .ఇందులో బీజేపీ నాయకులు పోల్సాని అనిల్ రావు, ఎనగందుల నారాయణ, బిర్కుల రాజేందర్, ఎనగందుల కుమార్, కొండా సురేష్, దానిపెల్లి సుధాకర్,లిఎనగందుల రవితేజ మరియు స్థానికులు పాల్గొన్నారు.

## కొడుకు గొంతు కోసి తండ్రి ఆత్మహత్య

**జన్నారం, జనవరి 18, సూర్య మేజర్ న్యూస్ :** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం రాంపూర్ గ్రామంలో ఆదివారం తొమ్మిది సంవత్సరాల కుమారుని గొంతు కోసి, తను కూడా గొంతు కోసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. జన్నారం ఎస్ఐ అనూష తెలిపిన వివరాల ప్రకారం రాంపూర్ గ్రామానికి చెందిన పాలగాని భూమయ్య (40) అనే వ్యక్తి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీనికి తోడు ఆయన కుమారుడు కార్తీక్ (9) పుట్టుకతోనే మానసిక వికలాంగుడు. గత కొన్ని రోజులుగా భూమయ్య తను మరియు తన కుమారుడు కుటుంబానికి భారంగా మారామని మనోవేదనకి గురవుతున్నాడని ఆదివారం ఆయన భార్య బయటకు వెళ్ళగానే ఇంట్లోకి వెళ్లి తన కుమారుడు కార్తీక్ ను కత్తితో గొంతుపై కోసి తను కూడా గొంతు కోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు అని తెలిపారు. భూమయ్యకు భార్య స్వరూపతో పాటు ఇద్దరు కూతుర్లు కూడా ఉన్నారు. ఆయనకున్న పిల్లల్లో కార్తీక్ మధ్య వాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన పదవ తరగతి మిత్రులు

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :** గత వారం రోజుల క్రితం సుర్జాపూర్ గ్రామానికి చెందిన చిట్యాల శంకర్ ప్రమాదవశాత్తు బైక్ పై నుండి కిందపడి తొడ ఎముక విరగడం జరిగింది. విషయం తెలుసుకున్న వారి యొక్క మస్కాపూర్ మరియు ఖానాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు1997 - 98 బ్యాచ్ కు సంబంధించిన పదవ తరగతి విద్యార్థులు ఆర్థిక సహాయం కింద 20 వేల నగదును ఆదివారం రోజున అందజేయడం జరిగింది. ఇందులో న్యాయవాది వెంకట్ మహేంద్ర , నువ్వుల రాజేందర్, సామా శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు బూసి నరేందర్ లు పాల్గొన్నారు.



## సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్‌గా ఎంపికైన ఎల్లూరు కిరణ్ కుమార్‌కు ఘన సన్మానం

**పెంచికల్‌పేట్,సూర్య మేజర్ న్యూస్ :** మండలంలోని ఎల్లూరు గ్రామానికి చెందిన దుర్గం కిరణ్ కుమార్ సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ కానిస్టేబుల్‌గా ఎంపికైన సందర్భంగా పెంచికల్ పేట్ మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన కిరణ్ కుమార్ పట్టుదలతో శ్రమించి దేశ రక్షణ విభాగంలో స్థానం సాధించడం



స్థానికుల్లో హర్షం కలిగించింది."కష్టపడితే విజయం సాధ్యమే. గ్రామీణ యువతకు కిరణ్ కుమార్ స్ఫూర్తి" అంటూ నాయకులు కొనియాడారు. పూలమాల, శాలువా సత్కారం, మిఠాయిలతో సన్మానించి భవిష్యత్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సముద్రాల రాజన్న, భక్తు సంతోష్,జాడి మల్లేష్ , నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 30 వ వర్ధంతి వేడుకలు.

**కాగజ్ నగర్, జనవరి 18, సూర్య మేజర్ న్యూస్ :**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి వేడుకలను కొమరం భీం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంటులోని కాగజ్నగర్ లోని ఎన్టీఆర్ చౌక్ లో తెలుగుదేశం పార్టీ ఆదిలాబాద్ పార్లమెంటు కన్వీనర్, సిర్పూర్ నియోజకవర్గం ఇంచార్జి గుల్లపల్లి ఆనంద్ కొమరం భీం జిల్లా ఆసిఫాబాద్ జిల్లా నాయకులు ఆత్మారాం,దాసరి శ్రీనివాస్లు ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి మహిళలకు సమాన హక్కును కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రెండు రూపాయలకే కిలో బియ్యం పేదవారికి కూడు, గూడు, నీడ అనే నినాదంతో అధికారం చేపట్టి తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కష్టపడ్డ మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ మధుకర్, గులాబ్ రావ్ , సంజీవ్, రాజేష్, ఎలమంచిలి శ్రీనివాస్ , చల్లూరి శంకర్,మక్బూల్ అహ్మద్,రామచంద్రయ్య, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

గౌలిగూడ ప్రజల కలను సాకారం చేస్తా

## గ్రామంలో ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తా. ఎమ్మెల్యే అనిల్ జాదవ్.

**నేరడిగొండ జనవరి 18 సూర్య మేజర్ న్యూస్.** మండలంలోని గౌలిగూడ గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే అనిల్ జాతకం ఆదివారం గ్రామాన్ని సందర్శించారు. ఎమ్మెల్యే రాకతో గ్రామస్తులంత ఏకమై డప్పు వాయిద్యాలతో పూజలు గజమాలవేసి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కోసం ఏకతాటిపై ఉంటామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గౌలిగూడ గ్రామంలో పారిల గుడిసెలు లేకుండా చూస్తానని అన్నారు. ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత తీసుకుంటానని గ్రామస్తులకు భరోసా ఇచ్చారు, గౌలిగూడ గ్రామానికి మొట్టమొదటిసారి రూ.1 కోటి 50 లక్షలతో బీటీ రోడ్డు మంజూరు చేయించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్ పలువురు బి ఆర్ ఎస్ నాయకులు, మహిళలు గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అగర్‌గూడ్ సమస్యలపై

## ఎమ్మెల్యేను కలిసిన బీజేపీ నాయకులు

**పెంచికల్ పేట్,జనవరి 18,సూర్య మేజర్ న్యూస్:**

పెంచికల్ పేట్ మండలం అగర్‌గూడ గ్రామపంచాయతీ సమస్యలను పరిష్కరించాలని బీజేపీ నాయకులు ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఎమ్మెల్యే నివాసంలో జరిగిన సమావేశంలో



నాయకులు ఈ కీలక అంశాలను వివరించారు.గ్రామ ప్రజాభివృద్ధికి సిసి రోడ్ల మంజూరు.ఆర్ అండ్ బి మెయిన్ రోడ్డు వెడల్పు, రవాణా సౌకర్యాలు.వేసవి కాలంలో త్రాగునీటి సమస్య పరిష్కారం.నూతన డాంబర్ రోడ్డు పనులు త్వరగా పూర్తి.వాహన ధరలు, రోడ్డు సమస్యలు ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నాయని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బీజేవైఎం అధ్యక్షులు,మీడియా కన్వీనర్ పాలే సంతోష్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు పాగిడి కాంతారావు, వగాడి కిషన్, మీసారి కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభించిన ఎల్లూర్ సర్పంచ్

**పెంచికల్ పేట్,జనవరి 18,సూర్య మేజర్ న్యూస్:**

పెంచికల్ పేట్, జనవరి18,ప్రజాదర్బార్ :ఎల్లూరు గ్రామ సర్పంచ్ చప్పిడే రవీందర్ ఆదివారం రోజు ఎఫ్డిఆర్ నిధుల కింద మంజూరైన రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభించారు. ఎల్లూరు నుంచి గొంతెమ్మ తల్లి ఆలయం



మేరగూడ వరకు రోడ్డు మరమ్మతులకు కొబ్బరికాయ కొట్టి గ్రామవాసుల మధ్య ప్రారంభోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎల్లూరు మాజీ సర్పంచ్ కుకిడే రాజేశ్వర్, అరకుల సంఘం మోర్చా అధ్యక్షులు చప్పిడే సత్యనారాయణ, గ్రామ వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలతోని మానసికోల్లాసం కలుగుతుంది

**- క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో బలరాం జాదవ్**

**నేరడి గొండ. జనవరి 18 సూర్య మేజర్ న్యూస్.**

క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ అన్నారు. మండలంలోని ఆరేపల్లి గ్రామంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బలరాం జాదవ్ హాజరైనారు. ఫైనల్ మ్యాచ్ జట్లను అభినందించి టాస్ వేశారు. ఈ సందర్భంగా బలరాం జాదవ్ మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించడం నైపుణ్యం గల క్రీడాకారులను వెలికితీయడం అభినందనీయం అన్నారు. గ్రామస్థాయిలో ఇలాంటి క్రీడ, పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు అభినందిస్తూ యువత ఇక ముందు క్రీడ పోటీలు క్రీడలు నిర్వహిస్తూ అన్ని రంగాలలో ముందుండాలని కోరారు అనంతరం రాష్ట్ర అధ్యక్షుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో క్రీడాకారులు యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ ఎస్ ఎం బి బాడ్మంటన్ టోర్నమెంట్

**మంచిర్యాల టౌన్, జనవరి 18,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల పట్టణంలో కాలేజీ రోడ్‌లో గల శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాల ఆవరణలో ఆదివారం ఎస్ ఎస్ ఎం బి బాడ్మంటన్ టోర్నమెంట్ జరిగింది.ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆవరణలో ప్రతి పండగ సందర్భంగా బాడ్మంటన్ పోటీలు నిర్వహిస్తునమ్మన్నారు. బాడ్మంటన్ సీనియర్ ప్లేయర్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ క్రీడాలతో మనసు,ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. బాడ్మంటన్ కోచ్ కిరిని శ్రీనివాస్ మాట్లాడుతూ యువత క్రీడాల పట్ల మక్కువ పెంచుకోవాలన్నారు. సీనియర్ ప్లేయర్ పెట్టాం మల్లేష్ మాట్లాడుతూ బాడ్మంటన్ అటతో శరీరం దృడం కావడంతో,ఉల్లాసంగా ఉంటారన్నారు.ఏడు టీంలు టోర్నమెంట్‌లో పాల్గొనగ, విజేతలుగా కతేర్ల తిరుపతి,వెంకటేష్ నిలిచారు.రన్నర్లుగా పెట్టాం మల్లేష్,తాళ్లపెల్లి మహేందర్ నిలిచారు.బెస్ట్ ప్లేయర్లుగా జక్కుల సురేష్,శేఖర్‌లు నిలిచారు. ఈ కార్యక్రమంలో రావుల నగేష్,మైలాగాని శ్రీనివాస్,రాజు,కల్లెపు గాలయ్య,భోగం వెంకటేష్,రాపోలు సాగర్, సతీష్ చారి, క్రీడాకారులు,తదితరులు పాలుగోన్నారు.



## ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్మల్ ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లు

**- నిర్మల్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి**

**- ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ ప్రతినిధి జనవరి 18, సూర్య మేజర్ న్యూస్.**

నిర్మల్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. రేపటి నుంచి 23వ తేదీ వరకు ఐదు రోజులపాటు ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్మల్ ఉత్సవాలను నిర్వహిస్తున్నందున, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదివారం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రధాన వేదిక, సంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనల వేదిక, స్టాల్స్, మరుగుదొడ్లు, సెల్ఫీ పాయింట్స్, పార్కింగ్, చిన్నపిల్లల ఆట విడుపు ప్రదేశం, ఎల్ఈడి తెరలు ఏర్పాటు చేసే ప్రదేశాలను పరిశీలించారు. అధికారులకు ముఖ్యమైన సూచనలు చేశారు. నిర్మల్ ఉత్సవాల కార్యక్రమానికి హాజరయ్యే సందర్శకులకు, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. సరిపడినన్ని కుర్చీలు, సరైన మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, త్రాగునీరు, లైటింగ్ వంటి వసతులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వివరించారు. నిర్మల్ జిల్లా చరిత్ర, సంస్కృతిక వారసత్వం ఉట్టిపడేలా







విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు.ఈ ఏర్పాట్ల పరిశీలనలో ఆర్డిఓ రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా అంబేద్కర్ యూత్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సారంగాపూర్,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని మలక్ చించోలి గ్రామ అంబేద్కర్ యూత్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా తాండ్ర సాయేంధర్,ఉపాధ్యక్షులుగా జెల్ల రాజేష్ కుమార్,క్యాషియర్‌గా జెల్ల అనిల్ కుమార్,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విజయ్,రాజలింగం,మహిపాల్, భూమేష్, గంగాధర్,సాగర్,ప్రశాంత్,ఆకాష్,కృష్ణ,శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



## గురుపాదుక దర్శనం సమ్మేళనానికి అందరూ ఆహ్వానితులే

చింతలమానేపల్లి, జనవరి 18, సూర్య మేజర్ న్యూస్:సనాతన ధర్మ పరిరక్షణతో పాటు ఆధ్యాత్మిక చైతన్యాన్ని ప్రజల్లో పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న జగద్గురు రామానందచార్య, స్వామి నరేంద్రచార్యజీ మహారాజ్ గురు పాదుక దర్శనం సమ్మేళనానికి జనవరి 20 మంగళవారం చింతలమానేపల్లి మండల కేంద్రంలోని మాస్టర్ మైండ్ పాఠశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గురుపాదుక దర్శనం అనేది కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమమే కాకుండా సమాజానికి మార్గనిర్దేశం చేసే మహత్తర సాధనగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆధ్యాత్మిక ప్రవచనాలు,ధ్యానం, గురు మహిమపై ప్రత్యేక సందేశాలు అందించనున్నట్లు తెలిపారు. గురుపాదుకదర్శనశీ, మహనీయుల స్పూర్తిదాయక సందేశాలు భక్తులకు అందనున్నాయని పేర్కొన్నారు.సమాజంలో శాంతి,సద్భావన,ధర్మబద్ధ జీవన విధానాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. గురుపాదుక దర్శనం కార్యక్రమానికి కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ హాజరై, ఆధ్యాత్మిక ఫలాన్ని పొందాలని రామానందచార్య నరేంద్రచార్యజీ మహారాజ్ సేవ భక్తమండలి ఆసిఫాబాద్ జిల్లా నిరీక్షక్ కాళిదాస్ గ్యార్,జిల్లా అధ్యక్షుడు రాజేందర్ బోర్కుటే, చింతలమానేపల్లి మండల అధ్యక్షుడు నాందేవ్ ఎల్ములే, రామానందచార్య నరేంద్ర చార్యజీ భక్తులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## సదర్మాట్ బ్యారేజీ పేరు మార్పుపై తీర్మానం

**మామడ, సూర్య మేజర్ న్యూస్**

పొన్కల్ గ్రామ ప్రజల త్యాగానికి గుర్తుగా సదర్మాట్ బ్యారేజీకి 'పొన్కల్ నాగ దేవత' పేరు పెట్టాలని స్థానిక అఖిలపక్ష నాయకులు కోరారు. ప్రాజెక్టు వల్ల నాగదేవత ఆలయం మునిగిపోవడంతో పాటు వందలాది ఎకరాల భూములు కోల్పోయామని వారు గుర్తు చేశారు. ఈ మేరకు గ్రామంలో సమావేశమై ఏకగ్రీవ తీర్మానం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బ్యారేజీకి కొత్త పేరును ఖరారు చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

